పెద్ద కథ

# శ్రమజీవనం

అరిగే రామారావు

(గత సంచిక తరువాయి)

## 16

ఒకనాటిరాత్రి వేణు ఆటోలో పడు కోవటానికి ప్రయత్నిస్తుండగా అందులో కూర విత్తనాల పేకెట్స్ కనిపిస్తాయి. ఎవరో ప్యాసెంజర్లు వదిలేసి వుంటారు.

మర్నాడు వుదయం స్నానంచేయబోతూ ఆ విత్తనాల్ని పెరట్లో నాటుతాడు.

రెండో రోజుకు అవి మొలకెత్తుతాయి. రోజూ స్నానం చెయ్యబోయేముందు వాటికి నీళ్లు పోస్తూవుంటాడు. ఆ విధంగా కూరపాదులు పెట్టి, కూరగాయలు ఆ పెరట్లో పండిస్తాడు. బోలెడు కూరలు కాసాయి. రోజూ వుదయం ఆ కూరలన్నీ కోసి గంపలో పెట్టుకుని, ఆటోలో మార్కెటుకు తీసుకెళ్ళి కూరలమ్మే రావమ్మ కిచ్చి అట్నుంచి తన పనిమీద పోతాడు.

అలా కూరల మీద కొంతడబ్బు సంపాదిస్తాడు. వాటి మొహాన ఇన్ని నీళ్ళు పోస్తే చూశావా ఎన్ని డబ్బులు ఇస్తున్నాయో అనుకుంటాడు.

ఒక రోజు మంజుల గుమ్మంలో నిలబడి 'వంకాయలు!' అని వీధిలో కూరలమ్మే వాడ్ని పిలుస్తుంది. పాతబాకీ అయిదు రూపాయలు యిస్తేగాని రానంటాడు వాడు.

అప్పుడు వేణు, 'వంకాయలు. వంకాయలు - లేత లేత వంకాయలు! కావాలంటే వూరికే ఇస్తాం-' అని చిన్నవదినతో సరస మాడబోతాడు. ఆమె కోపగించుకుని విసురుగా లోపలికెళ్ళిపోతుంది. తలుపు వేసుకుంటుంది.

ఎవరూ చూడకుండా శాంతకు వంకాయలు కోసి దొడ్డిదార్ని యిస్తాడు. ఆ రోజు ఆమె వాటితో కూర వండుతుంది. భోజనాల దగ్గర బాబీ ఈ విషయం వెల్లడిస్తాడు. శ్రీధరరావుగారు నోట్లో పెట్టుకుంటున్న ముద్ద కిందకు దింపుతారు.

"ఆ వెధవ పండించిన వెధవ కూరలు నేను తినను-" అని కోపంగా అన్నం దగ్గర్నుంచి లేచిపోతారు.

ఒకసారి. పానకాలు చాటుగా వంకాయలు కోసుకొని, యింటికి తీసికెళ్ళబోతుంటే వేణు పట్టుకున్నాడు. కమిషన్ డబ్బులిన్ని ఏం చేస్తున్నావని చురకలు తగిలిస్తాడు.

## 17

కూరలమ్మే రావమ్మకు ఒక గేదె వుంటుంది. కూతురుకు జబ్బుగా వుందని కబురు తెలియగానే రావమ్మ పల్లెకు బయలు దేరుతుంది. ఇక్కడ మకాం ఎత్తేసుంది. ఆమెకు అర్జంటుగా డబ్బు కావాలి. వేణు, ఆ డబ్బు సర్దుతాడు. అందుకని, రావమ్మ ఆ గేదెని వేణు కిస్తుంది. నాకు గేదె ఎందుకు అంటాడు. రోజూ రెండు శేరు పాలు యిస్తుంది. అమ్ముకోవచ్చు అని రావమ్మ సలహా యిస్తుంది. వేణు, డబ్బుల యావలో వున్నాడు కాబట్టి వెంటనే అంగీకరిస్తాడు.

ఆ గేదెను తీసుకొచ్చి యింటి ముందు పెరట్లో కట్టేస్తాడు. దానికొక చిన్న పాక ఏర్పాటు చేస్తాడు. రోజూ ఆటోలో గడ్డి మోపు తీసుకొస్తాడు.

ఎలాగో తంటాలుపడి పాలు తీయటం నేర్చుకున్నాడు. రోజు వుదయమే పాలు తీస్తాడు. పాలమ్మే కొంతమ్మ వచ్చి పాలు పోయించుకుపోతుంది. తను గుమ్మపాలు త్రాగుతాడు.

ఒకసారి బాబీకి గ్లాసులో పాలుపోసి యిస్తాడు. వాడు దొంగచాటుగా తాగుతుంటె యశోద వచ్చి, నోటిదగ్గర గ్లాసు విసిరికొడుతుంది. వేణు చాల బాధపడతాడు.

వేణు. "రోజుకు ఆరు గంటలు అద్దం ముందు కూర్చుని మేకప్ అవుతారేకాని, యింటి ముందు కనీసం కూర మొక్కలన్నా పెంచుకోరు. నీళ్ళకాఫీ త్రాగుతారేకాని, కనీసం ఒక గేదెనయినా పెట్టుకోరు-" ఇలా చిన్నవదెన్ని ఒక రోజు ఎత్తిపొడుస్తాడు.

ఆమెకు కోపం వస్తుంది. వుడుక్కుంటుంది. వేణు లేని సమయం చూసి, అక్కసు కొద్దీ గేదెను విప్పి కూర మొక్కల మీదకు వదులుతుంది. శాంత అడ్డు చెబుతుంది. శాంతని నానా మాటలు అంటుంది. గేదె కూరపాదులన్నింటిని పాడు చేస్తుంది. రాత్రికి వేణు వచ్చి బాబీ ద్వారా విషయం తెలుసుకుని బాధపడతాడు. ఏదైనా ముఖ్య విషయం బాబాయికి చెప్పాలంటె పలకమీద వ్రాసి కిటికీలో పెడతాడు. వేణు కూడా ఏవయినా తినుబండారాలు బాబీకి ఆ కిటికీలో పెడతాడు. బాబీ అవి తీసుకొని తింటుంటే యశోదచూసి తీసిపారేస్తుంది.

## 18

అరుణ, వేణుకి ఎన్నో వుత్తరాలు రాస్తుంది. కాని అవన్నీ పాత అడ్రసుకే పోతాయి. ఆ బంగళాలో వుండే ఒక లావుపాటి షావుకారు అతని పడుచుపెళ్ళాం ఆ ఉత్తరాలన్నింటిని అందుకుని, పడక గదిలో వాట్ని చదువుకుంటూ సరదా పడుతూ వుంటారు. ఉత్తరాలు రాకపోతే వాళ్ళకు బాధగా వుంటుంది.

అరుణకు కంగారుగా వుంటుంది. కాలేజీలు తెరిచినా వేణు రాడు. అతని విషయాలే తెలియవు. తన (ప్రేమ) లేఖలకు సమాధానాలు రావు.

అందుకని ఒక రోజు ఆమె స్వయంగా ఈ వూరికి వస్తుంది. స్టేషన్లో రైలు దిగుతుంది. వేణు ఆటోనే ఎక్కుతుంది. వేణు కూడా ఆమెను గమనించడు. తమ పాత బంగళాకెళ్ళి. అక్కడ దర్వాన్ తో, "వేణుగారున్నారా?" అని అడుగుతుంది. అప్పుడు చూస్తాడు. "ఇదిగో. వేణు!" అని "పీకేప్" తీస్తాడు, ఆమె ఆశ్చర్యపోతుంది.


Bapu

ఆమెకు జరిగినదంతా చెబుతాడు.

సరే. మా వూరు పోదాం రమ్మంటుంది. అందుకు వేణు అంగీకరించడు. ఈ నాటి చదువుల్ని గురించి తన భావాలు చెప్తాడు. ఎమ్మే చదివినవాళ్ళు కూడా ఆటోలు నడుపుతున్నారంటాడు. అందరు కష్టపడి పని చెయ్యకపోవటంవల్లే ఈ దేశం ఇలా వుందంటాడు. తమ సంసారం ఒక దారికి వచ్చేవరకు, తనూ గొప్ప ధనవంతుడయ్యేవరకు తను ప్రేమను, హృదయాన్ని అన్నింటిని విస్మరిస్తానంటాడు. తన తండ్రి ఆర్థిక సహాయం తీసికోమంటుంది.

అందుకు అతను అంగీకరించడు. ఆమెను తిరిగి వూరికెళ్ళిపొమ్మని సలహాయిస్తాడు. ఆమె ఏడుస్తుంది. నిష్ఠూరాలు ఆడుతుంది. ఏమయినా అతను తన నిశ్చయాన్ని మార్చుకోడు.

అరుణ సూట్‌కేసు తీసుకొని రోడ్డు వెంట వెడుతుంటుంది.

అటువయిపు పాలమ్మే కాంతమ్మ వెడుతూవుంటుంది. ఆమె వేణుని పలకరిస్తుంది. వేణు ఆటోలో వెళ్ళిపోతాడు. తర్వాత కాంతమ్మ అరుణను చూస్తుంది. ఆమెను గుర్తుపట్టి పలకరిస్తుంది. ఒకప్పుడు కాంతమ్మ అరుణ వాళ్ళింటిలో పనిచేసినావిడ.

కాంతమ్మద్వారా అరుణ వేణుకి సమ్మంధించిన ఇతర సంగతులు, అంటే గేదెపాలు అమ్మటం గట్రా తెలుసుకుంటుంది.

సాలోచనగా తల పంకిస్తుంది.

"కాంతమ్మ, నీవు నాకొక సహాయం చేస్తావా?" అని అడుగుతుంది. "అంతకంటేనా అమ్మా!" అని అంటుంది కాంతమ్మ.

## 19

ఆ మర్నాడు పాలకోసం కాంతమ్మకు బదులు అరుణవస్తుంది. పల్లెటూరిపిల్ల లాగా వేషంమార్చుకొని, కాంతమ్మ మేనకోడల్ని అంటూ వస్తుంది మా అత్తకు జ్వరం వచ్చిందంటాడు.

"అరుణా లాగా వున్నావే!" అంటాడు వేణు.

"అదెవతె!" అని దీర్ఘం తీసి పల్లెటూరి యాసలో మాట్లాడుతుంది. ఆమె మాటలకు వేణు నవ్వుతాడు. ఎక్కిరిస్తాడు.

అలా రోజూ వుదయం పాలకోసం అరుణే వస్తుంటుంది.

వేణుని ఆటలు పట్టిస్తుంటుంది. యమ అల్లరి చేస్తుంది. వేణు చాటుగా పాలల్లో నీళ్ళు కలుపుతుంటే దొంగను పట్టుకుంటుంది.

తనకు చదువునేర్పమని వెంటపడుతుంది. వేణు మామూలుగా వుండే ఆటోస్టాండ్ దగ్గరకు మధ్యాహ్నంపూట అన్నంతీసికెళుతుంది. అతను తిననంటే, తినేవరకు మారాం చేస్తుంది. అతనితో అక్షరాలు నేర్పించుకుంటుంది - మీదమీద పడుతుంటుంది.

ఒకసారి ఆటోసీటు క్రింద తనఫొటోను, ఆ రోజు స్టేషనో వేణు తీసికున్న తన 'స్కార్ఫ్'ను చూస్తుంది. 'ఇదేంటి పాత గుడ్డ!' అని ఆటోను తుడవబోతుంది. వేణు కోపగించుకుంటాడు. అది తన ప్రాణంతో సమానమంటాడు అప్పట్నుంచి అరుణ తనను గురించి ఫొటోలో 'గుంట'గా చులకనగా మాట్లాడుతుంది. వేణుకు కోపం వస్తుంది. తనమీద అతనికున్న ప్రేమానురాగాలకు తనలో తాను మురిసిపోతుంది. అతనికి కోపం తెప్పించటం ఆమెకు సరదా.

వేణు వాళ్ళ యింటి కెదురుగా వున్న మేడలో ఒక యువతి ఎప్పుడూ కిటికీ దగ్గర కూర్చొని అతనికి పోజులు కొడుతూ వుంటుంది. ఆమెను చూస్తే అరుణకు ఒళ్లు మంట. అసూయ పడుతుంటుంది. ఆ యువతిని గురించి వేణు దగ్గర చెడుగా మాట్లాడుతుంది; వేణుని, కట్టుకున్న పెళ్లాం లాగా. వూరికే సాధిస్తుంది. వేణుకు అయోమయంగా వుంటుంది. మధ్యలో ఈ పిల్లకేంటి బాధ అనుకుంటాడు. ఆమాటే అరుణతో అంటాడు. ఆమెను వుడికిస్తూ వుంటాడు. ఆ యువతిని గురించి, 'మా మేడ సుందరి' అని అంటాడు అరుణ దగ్గర.

"అవునూ. నీకసలు సిగ్గు, శరంలేదు. వీధికొక సుందరిని వూరిస్తూ వుంటావ్!" అని కోపంగా అంటుంది. బుగ్గలు పొడుస్తుంది. "ఫొటోలో గుంటకు కార్డు రాస్తాను."

ఆ 'మేడసుందరి' అప్పుడప్పుడు వేణుకు వాళ్ళ పనిపిల్ల ద్వారా ఫలహారాలు పంపుతుంది. అరుణ ఆ పనిపిల్లను పట్టుకుని "ఆమెకు పనీపాట లేదా? ఫలహారాలు వండి వడ్డించి కుర్రాళ్ళకు పంపటమేనా?" అని జాడించి పారేస్తుంది. 'మేడసుందరి' అరుణను ఎక్కిరిస్తుంది.... ఈమె చీపురికట్ట చూపిస్తుంది. అలా, వాళ్ళిద్దరి మధ్య అదో రకమైన పోటీ. వైరం.

ఒక రోజు ఆ 'మేడ సుందరి' బజార్లో కనిపిస్తుంది. ప్రక్కన పనిపిల్ల కూడా వుంటుంది. అరుణ అన్నం ఇవ్వటానికి ఆటోస్టాండ్ కెళుతుంది. పనిపిల్ల అమ్మగారికి ఆటో కావాలని అడుగుతుంది.

"ఎక్కడా ఆటోలు లేనట్లు ఈ ఆటో కావాలా?" అని అరుణ ఆ 'మేడ సుందరి' మీద పోట్లాడుతుంది.

పాపం, ఆమె నోరు కదపకుండా దిక్కు మొగం వేసుకుని చూస్తుంది, ఇంతకీ మేడ సుందరి మూగది—మాటలు రావు.

అచ్చం వేణులాగ వుండే వాళ్ళన్నయ్య ముక్కోటి ఏకాదశికి స్నానానికెళ్ళి కృష్ణలో మునిగిపోయాడట. వేణును చూసినప్పుడల్లా వాళ్ళన్నయ్య గురుతు వస్తాడు అని కన్నీళ్ళు పెట్టుకుని సైగలు చేసి చెప్తుంది.

వేణు, అరుణ ఆమె కథ విని ఆశ్చర్యపోతారు. జాలిపడతారు.

అరుణ చాల బాధపడుతుంది.

అప్పట్నుంచి అరుణకు ఆ మేడసుందరి స్నేహం అవుతుంది.



గాథావళి

## రఫీ సాహెబు సెన్సారు ఉత్తరం

క్విట్ ఇండియా ఉద్యమంలో డాక్టర్ రఫీ అహమద్ కిద్వాయ్, డాక్టర్ సంపూర్ణానంద్, శ్రీ పురుషోత్తందాసు టాండన్‌లను రాయ్‌బెరెలీ జైల్లో ఉంచారు. సోషలిస్టు పార్టీని దానిపుట్టుకనించి వ్యతిరేకించిన డాక్టర్ కిద్వాయ్ తాము సోషలిస్టులమని చెప్పుకునేవారికన్నా ఎక్కువ సామ్యవాది. సెక్యులర్ భావాలు కలిగిన గొప్ప జాతీయ నాయకుడు.

డిటెన్యూల ఉత్తరాలు పరిశీలించేటప్పుడు ఎంతో అశ్రద్ధ కనబరిచేవారు జైలు అధికారులు. వాటిని తిరిగి అతికించేటప్పుడు అనేక అక్షరాలు చెరిగిపోయేవి. తమకొచ్చిన ఉత్తరాలను చదువుకోవడం పెద్దసమస్యగా మారిపోయేది. సెన్సారు అధికారులకు గట్టిగా బుద్ధి చెప్పాలనుకున్నాడు రఫీ సాహెబ్.

ఆయనే ఒక ఉత్తరం తనకు తాను రాసుకుని పోస్టుచేశాడు. అలవాటుప్రకారం సెన్సారు అధికారులు ఆ ఉత్తరాన్ని చించి చూశారు. అందులో యిలా ఉంది:

"సెన్సారు మిత్రమా, మీరు మా ఉత్తరాలను చదివి, తిరిగి కవర్లో పెట్టి అతికించేటప్పుడు ఇంకొంచెం జాగ్రత్త వహిస్తే మీకు పుణ్యం ఉంటుంది. మేము మా ఉత్తరాలను చదువుకోగలుగుతాము".

ఈ ఉపాయం చక్కగా పనిచేసింది. యితర డిటెన్యూల సంగతి ఎలా వున్నా ఇకముందునుంచి రఫీ సాహెబ్ ఉత్తరాలు మాత్రం జాగ్రత్తగా సెన్సారు చేయడం జరిగింది.

— జి. వెంకట రామారావు

## 20

రాణికి ఒక రోజు ఒక బట్టలషాపుముందు ఒక రోడ్డు సైడు రోమయో (రో. రో.) తారసపడతాడు. ఆమె షోకేసులో బొమ్మ కట్టుకున్న చీర వంక ఆశగా చూస్తూవుంటుంది. రో, రో. ఆమెతో పరిచయం చేసుకుంటాడు. ఆమెను షాపులోకి తీసికెళతాడు. "మీకీ చీర ఎంతో బాగుంటుంది— ఆ చీర ఎంతో బాగుంటుంది" అని ఆమెకు రెండు మూడు చీరలు పేక్ చేయిస్తాడు. అక్కడ్నుంచిఒకలాడ్జింగ్‌కు తీసికెళ్తాడు మాయమాటలు చెప్పి అక్కడ వున్న ఒక రసికుడికి ఆమెను అంటగడతాడు. ఆ రసికుడు ఆమెను బలవంతం చేసాడు. ఆమె పారిపోతుంది. ఆ రసికుడు ఆమెను వెంటాడి తన కార్లో బలవంతంగా తన బంగళాకు తీసికొనిపోతుంటాడు. రాణి గింజుకుంటుంది.

ఈ దృశ్యం ఆటోలో పోతూ వేణు చూస్తాడు. ఆ కారును వెంటాడతాడు. ఆ రసికుడ్ని పట్టుకుని నాలుగు వుతికి, రాణిని ఇంటిదగ్గర దిగపెడతాడు.

## 21

పానకాలు ఒక రోజు యింటికి రాగానే అతని కంట పడ్డ దృశ్యం చూడగానే అతని గుండె ఆగిపోయినంత పనవుతుంది.

అతని భార్య రమను ఒక యువకుడు దగ్గరకు తీసికుని ప్రేమగా, "ప్రేయసీ. నిన్ను మనసారా ప్రేమించాను. నీవు లేనిదే ఒక్క క్షణమయినా బ్రతకలేను.' అని ప్రేమ పలుకులు పలుకుతుంటాడు, డ్రామా ఫక్కీలో.

"అమ్మో, అమ్మో! ఎంత మోసం ఎంత మోసం!" అని పానకాలు గుండెలు బాదుకుంటాడు.

ఆ యువకుడు పానకాల్ని చూసి నవ్వి, "నేను మామయ్యా సీతను!" అని చొక్కాలోపల వున్న జడను బయటికి తీస్తుంది.

"మా కాలేజీలో మా ఆడపిల్లలందరం కలిసి ఈ రాత్రికే నాటకం వేస్తున్నాం. నా పోర్షను వచ్చిందో రాలేదో, స్టేజి మీద భయం లేకుండా యాక్టు చెయ్యగలనో లేదో వూరికే రమత్తయ్య దగ్గర రిహార్సలు చేస్తున్నాను." అని చెప్పింది.

"అమ్మయ్య!" అని అనుకుని పానకాలు పకపక నవ్వుతాడు.

"మీ బుద్ధి పోనిచ్చుకున్నారుకాదు!" అని భార్య రుసరుసలాడుతుంది.

* * *

మరో రోజు యింటికి వచ్చేసరికి ఇదే తంతు జరుగుతుంటుంది.

"ఏం సీతా. మళ్ళీ నాటకం వేస్తున్నారా?" అంటూ అక్కడవున్న కుర్చీలో కూర్చుంటాడు.

తాఫీగా చుట్ట వెలిగించి. 'మిగతాది కూడా కానీయ్ చూస్తాను, సరదాగా—" అంటాడు, కుర్చీలో జారగిలపడి కూర్చుంటూ.

డైలాగులతో పాటు యాక్షను కూడా జోరుగా సాగుతుంటుంది. కౌగిలింతల వరకు వస్తుంది వ్యవహారం.

ఇంతలో, 'రమత్తయ్యా!" అంటూ బయట్నుంచి సీత లోపలికి వస్తుంది.

సీతను చూడగానే పానకాలు అయోమయంలో పడతాడు.

అయితే వీడెవడు? వాడు ఎదురింటి కాలేజి కుర్రాడు.

కర్ర తీసుకుని వాడి వెనకాల పడతాడు. వాడు పారిపోతాడు. అప్పుడు భార్య మీదకు లేస్తాడు.

"నాకేం తెల్సు. నేనూ సీతే అనుకున్నాను."

"కౌగిలించుకుంటుంటే సీతయింది. ఎవరయిందీ తెలియటంలేదా?" అని శివాలు తొక్కుతాడు.

## 22

వేణు స్నానం చెయ్యటానికి బావిదగ్గర నీళ్ళు తోడుకుంటూ వుంటాడు. ఇంతలో బిందెలు తీసుకుని శాంత నూతిదగ్గరికి వస్తుంది.

"ఏంటి వదినా, నీవు వచ్చావు? పని మనిషి ఏమయింది?" అని ఆశ్చర్యంగా అడుగుతాడు.

"మానేసింది వేణు. నెలలకొద్దీ జీతాలు ఇవ్వకపోతే ఎంతాకని వూరికే చేస్తారు. వాళ్ళూ బ్రతకాలిగా."

వేణు బరువుగా నిట్టూర్చి ఆమెకు కావల్సిన నీళ్ళన్నీ తోడిపోసాడు.

అప్పుడు అంతకు ముందే పని మానేసాడు.

ఆ యింటి పరిస్థితి మరి క్షీణదశకొచ్చింది. ఎక్కడా దమ్మిడీ అప్పు పుట్టడం లేదు. ఇంటిమీద మరో అయిదు వేలిచ్చి ఇకంతకంటె ఎక్కువ ఇవ్వనని సేట్ ఖరాకండిగా చెప్పేశాడు. ఆ అయిదు వేలుకూడా అయిపోతాయి. మళ్ళీ వ్యాపారం చేసే ప్రసక్తే లేదు. ఇల్లు గడవటమే గగనమయిపోతుంది.

మంజులను అంతవరకు పొగిడిన ఆమె స్నేహితురాండ్రు, క్లబ్‌సభ్యులు ఆమెను చులకనగా చూడసాగారు. ఆమె మామూలు క్లబ్ సభ్యత్వాన్ని కూడా రద్దుచేశాడు. కార్యదర్శి పదవి అంతకు ముందేపోయింది. ఆమె బయటికి పోవటంలేదు.

యశోదాదేవి, రాణీలు కూడా సాటి వారితో అవమానాలు, అవహేళనలు పొందుతారు.

మధు డబ్బు కోసం మానాభిమానాలు అమ్ముకునే హీనస్థితికి వచ్చాడు. అతడ్ని ఒక 'బాస్' డ్రాప్ చేస్తాడు. అతనికి డబ్బు లిచ్చి పేకాడిస్తాడు. అందుకు కూలిలాగా కొంత డబ్బు యిస్తాడు. దానితో త్రాగటం. రీటాతో కులకటం.

వేణు సంపాదన రోజు రోజుకి పెరుగుతూ వుంటుంది. బ్యాంకు అప్పు తీరిపోయింది. మరో ఆటో కొనాలనే ప్రయత్నంలో వుంటాడు.

## 23

పానకాలు బజార్లో పోతుంటే, లోగడ రాణి వెంటపడిన రసికుడూ (పేరు సుందర్), అతని సావాసగాడు సత్తార్ చూస్తారు.

"ఈ నక్కగాడ్ని పడితే పనయిపోతుంది గురూ!" అంటాడు సత్తార్.

పానకాల్ని పట్టుకుంటారు. రాణిని మాకు అప్పచెప్పాలని బెదిరిస్తారు.

"దాని కోసం ఇంత ఇదెందుకయ్యా బాబు. తప్పకుండా చేస్తాను. అచ్చంగా కావాలా?"

"అఁ - పెళ్ళి కూడా చేసుకుంటాను."

"పెళ్ళా - చెప్పావు కాప్ -" అని పానకాలు నవ్వుతాడు. సుందర్ దగ్గర కొంత డబ్బు రాబడతాడు.

* * *

వేణు రావిచెట్టు దగ్గర ఆటో పెట్టుకుని కూర్చుంటే అరుణ వస్తుంది. కాసేపు అదీ ఇదీ అల్లరి చేస్తుంది. పోతూ వేణు మొగానికి మసిపూసి పోతుంది. అద్దంలో చూసుకుంటాడు. తుడ్చుకోబోతుంటే. ఇంతలో పానకాలు. 'ఏయ్, ఆటో!' అని వస్తాడు.


డా॥ పి.వి.కె.రావ్, B.A. సెక్స్ స్పెషలిస్ట్
వైద్యవిద్వాన్ - వైద్యాచార్య



హస్తప్రయోగం, వరములబలహీనత, అంగము చిన్నదగుట, శీఘ్రస్ఖలనము, శుక్లనష్టము, సుఖరోగములకుమావ

సికవ్యాధులకు శాస్త్రీయచికిత్స

విదేశీ యంత్రములతో ప్రత్యేక చికిత్స. పోస్టుద్వారా కూడా చికిత్స గలదు.

రావూస్ క్లినిక్

ట. బి. రోడ్, తెనాలి. ఫోన్ : 100.

SUVARNA


తనని వీడు గుర్తు పట్టలేదు. ఇదీ ఒకందుకు మంచిదిలే అనుకుంటాడు వేణు.

పానకాలు వెంట యువరాజు వేషంలో వున్న సుందర్. అతని అసిస్టెంట్‌గా సత్తార్ వుంటాడు.

ముగ్గురూ వేణు ఆటో ఎక్కుతారు.

"వీడు ఆటో వేణుగాడు తెలుసా నీగ్గో!" అని వేణుని పానకాలు అడుగుతాడు. వేణు తెలియదంటాడు.

దార్లో వాళ్ళ మాటల్నిబట్టి ఎవరో పిల్లను పెళ్ళి చేసుకుంటానికి వీళ్ళు మోసం చేయబోతున్నారని తెల్సుకుంటాడు.

పానకాలు, "వేణుగాడని, దానిఅన్నయ్య వున్నాడులే - వుత్త రౌడీవెధవ. జాగ్రత్తగా వుండాలి" అని మధ్యలో అంటాడు.

దీన్నిబట్టి వీళ్ళు తమ యింటికే వెళ్ళుతున్నారని తెల్సుకుంటాడు. కోపంగా పళ్ళు కొరుకుతాడు.

వీళ్ళను. శ్రీధరరావుగారూ యశోదాదేవి వాళ్ళూ అట్టహాసంగా ఆహ్వానిస్తారు. ఇలా గొప్ప జమీందార్ల సమ్మంధం తీసికొన్తున్నాను కట్నంలేకుండా పెళ్ళిచేసుకొంటారు ఆ తర్వాత మనమే కావాలంటే రెండు లక్షలు తిసికుని వ్యాపారం పెట్టుకోవచ్చు - అని అతను ముందే పానకాలు వీళ్ళకు చెప్పివుంటాడు.

వేణు మధ్యలో ప్రవేశించి తను రాణీ అన్నను, ఆటో తోలుతాను. గేదెపాలు అమ్ముకుంటానని ఆ సమ్మంధం చెడకొట్టే మాటలు చెబుతాడు (మొగానికవున్న మసి కడుక్కుని వస్తాడు).

ఆ రోజు తనని మక్కెలు విరగ్గొట్టిన వాడు ఇతనే అని యువరాజు వేషంలో వున్న సుందర్ గ్రహిస్తాడు. భయంతో వణికిపోతాడు. ఇంకా తాము అక్కడ వుంటే గుట్టంతా తెల్సిపోతుందని గ్రహిస్తాడు. వేణు తెల్సుకోలేదు.

"మేం జమిందార్లం; ఇలాటి గేదెపాలమ్ముకునే సమ్మంధాలు చేసుకోం" అని కోపం వచ్చినట్లు నటించి అక్కడ్నుంచి జారుకుంటాడు.

శ్రీధరరావుగార్కి వేణుమీద అంతులేని కోపం వస్తుంది. దానికితోడు పానకాలు ఎక్కేస్తాడు. యశోద నానా మాటలు అంటుంది.

ఆయన కొడుకును చెంపమీద కొట్టి. దుర్భాషలాడి, "నీవు పెరట్లోకూడా వుండటానికి వీల్లేదు" అని బయటికి గెంటేస్తారు.

వేణు కోపంగా వెళ్ళిపోతాడు.

## 24

అరుణ తండ్రికి ఆరోగ్యం బాగుండటం లేదని వుత్తరం వస్తుంది. తండ్రిని చూసి మళ్ళీ త్వరలో వచ్చేస్తానని బయలుదేరుతుంది. వెళ్ళేముందు తన రహస్యం వేణుకు తెలియనీయవద్దని, ఎప్పటికప్పుడు వేణు సంగతులు తనకు తెలుపుతూ వుండాలని కాంతమ్మ దగ్గర మాట తిసికొంటుంది.

వేణు కోపంగా తండ్రి యింటి దగ్గర్నుంచి వచ్చేసరికి. అరుణ వూరెళ్ళిపోయి వుంటుంది. వేణు తన మకాం కాంతమ్మ యింట్లోనే పెడతాడు.

కాంతమ్మ యింట్లో అరుణ వదిలేసి వెళ్ళిన ఇంగ్లీషు నవల చూసి, దాని మీద పేరు చూసి 'పాలపిల్ల' ఎవరో కాదు అరుణేనని గ్రహిస్తాడు. నవ్వుకుంటాడు.

ఆ విషయం మనస్సులోనె వుంచుకుంటాడు.

## 25

వేణు మరో ఆటో కొంటానికి "లోన్" కోసం మళ్ళీ బ్యాంకుకెళ్ళుతాడు. వేణు నిజాయితీగా, త్వరగా బ్యాంకు అప్పు తీర్చేసినందుకు బ్యాంక్ ఏజంటు అభినందిస్తాడు.

"మీరు ఏదైనా చిన్న పరిశ్రమలాటిది పెట్టండి. అందుకు కావల్సిన పెట్టుబడి నేను ఎక్కువ మొత్తంలో శాంక్షను చేస్తాను." అని ఏజంటు అంటాడు.

బ్యాంక్ ఏజంట్ సహాయసహకారాలతో సీసాలు తయారు చేసే ఫ్యాక్టరీ పెడతాడు. అనతి కాలంలోనే అది అభివృద్ధి చెందుతుంది. ఒక మందుల కంపెనీ వాళ్ళకు కావల్సిన సీసాలన్నింటికి వీళ్ళకే ఆర్డరు ఇస్తుంది.

వేణు మంచి లాభాలు తీస్తాడు. ఫ్యాక్టరీకి దగ్గరగా ఒక మేడ అద్దెకు తీసుకుని అందులో ఉంటూ వుంటాడు. కారు కొంటాడు.

కాంతమ్మ కూడా అతనితో పాటే వుంటుంది.

నాల్గు డబ్బులున్నాయి కదా అని వేణు కష్టపడి పని చెయ్యటం మానేయడు. మళ్ళీ ఆ యింట్లో కూరపాదులు పెడతాడు. మూడు గేదెలు కొంటాడు. కోళ్ళను పెంచుతాడు. కాంతమ్మ ఇవన్నీ చూచుకుంటున్నది. అతనికి వీలు చిక్కినప్పుడల్లా తనూ పనిచేస్తాడు.

అతను వుంటున్న యింటి కెదురింట్లో ఒక మధ్య తరగతి సంసారి వుంటాడు. అతనికి వయస్సులో వున్న ఒక కూతురు వుంది. ఇంకెవరూ లేరు. ఆమె చేత బలవంతంగా వ్యభిచారం చేయించి. ఆ డబ్బులతో తను త్రాగి. బ్రాకెట్ ఆడుతుంటాడు. ఒక రాత్రి ఒకేసారి ముగ్గురు విటులు వచ్చే

సరికి ఆ అమ్మాయి కేకలు పెట్టి ఏడుస్తుంది. వేణు పెళ్ళి విషయ మేమిటో తెలుసుకుంటాడు.

ఆ పిల్లను తనింటికి తీసికొస్తాడు. ఆమె తండ్రిని చివాట్లు వేస్తాడు. శ్రమ పడకుండా సుఖాలు కావాలనే మనస్తత్వం గల మధ్యతరగతి వాళ్ళందర్నీ విమర్శించి మాట్లాడుతాడు.

మర్నాడు ఆ పిల్ల తండ్రికి తన ఫ్యాక్టరీలో వుద్యోగమిస్తాడు. ఆ పిల్లను కాంతమ్మకు సహాయంగా వుండమంటాడు.

## 26

పానకాలు పడుచు పెళ్ళాం రమ. అతడు శ్రీధరరావుగారి దగ్గర్నుంచి అన్యాయంగా రాబట్టుకున్న డబ్బు, నగలూ తీసుకుని ఎదురింటి కాలేజి స్టూడెంట్‌తో మద్రాసు పారిపోతుంది, సిన్మాల్లో వేషాలెయ్యటానికి.

పానకాలు బికారి అవుతాడు.

శ్రీధరరావుగారి దగ్గరకు వచ్చి తనుచేసిన తప్పుడు పనులకు పశ్చాత్తాపపడతాడు.

ఆ రోజు వేణు చెడగొట్టిన పెళ్ళి సమ్మంధం మాయ సమ్మంధం అని చెబుతాడు. శ్రీధరరావుగారు కొడుకును కొట్టి వెళ్ళగొట్టినందుకు బాధపడుతాడు.

## 27

అరుణ మళ్ళీ "పాలపిల్ల" వేషంలో వేణు యింటికి వస్తుంది.

ఆమె రహస్యం తెలియనట్లే వుంటాడు. కాని. ఆమె లోగడ కవ్వించినప్పుడు వెనకడుగు వేసినవాడు, ఇప్పుడు ఆమె మీద మీదకు వస్తున్నాడు. సరసాలు ఆడుతున్నాడు. ఏదో ఒక నెపంతో ఆమెను కౌగలించుకుంటున్నాడు. ఆటలు పట్టిస్తున్నాడు.

## 28

సేట్ తన బాకీ క్రింద శ్రీధరరావుగారు వుంటున్న యిల్లును కట్టమంటాడు. అందరూ కట్టుబట్టలతో బయటికి వస్తారు.

శాంత, వేణు దగ్గరికి వెళదాం అని అంటుంది. ఆడవాళ్ళందరూ అంగీకరిస్తారు. కాని, శ్రీధరరావుగారు వొప్పుకోరు.

"ఆ ఫూల్ వచ్చి నన్ను బ్రతిమాలి తీసికెళ్ళే వరకు రాను -" అని చిన్న పిల్లవాడిలాగా పట్టుపట్టి కోవెల్లో కూర్చుంటారు.

మిగతా వాళ్ళందరు వేణు దగ్గరికి వెళతారు.

విషయం తెల్సుకొని, వేణు చాల బాధపడుతాడు. తండ్రి దగ్గరకు పరుగెత్తుతాడు.

తండ్రిని తనింటికి రమ్మని బ్రతిమాలుతాడు, అన్ని రకాలుగా బ్రతిమాలించుకుని "కోడిపలావు తిని చాన్నాళ్ళయింది. కోడిపలావు చేయించి పెడతావా? వస్తాను" అంటారు.

"ఓయస్‌గా" అంటాడు.

"సరే, పదరా ఫూల్!" అంటారు.

## 29

ఎవరూ సోమరులుగా వుండకూడదు. కాలాన్ని అనవసరంగా వృధాచెయ్యకూడదు ఎవరి చేతనైన పని వాళ్లు చెయ్యాలి. కష్టపడి పని చెయ్యటం నామోషిగా భావించకూడదు. అప్పుడే కుటుంబ సంపదా, దేశసంపదా పెరుగుతుంది—ఈవిధమైన భావాలను ఒక ఆశయంగా, నినాదంగా రూపొందిస్తాడు వేణు. దీన్ని ఒక "రూలు" గా శాసిస్తాడు. దీనికి ఆ యింట్లో ప్రతివాళ్ళు కట్టుబడి వుండాలి. తండ్రయినాసరే. తల్లి అయినాసరే. ఎవరూ ఎక్కువకాదు, ఎవరికీ exception లేదు.

ఒక్కొక్కరికి ఒక్కొక్క పని పురమాయించాడు. ఎవరి పనిని వాళ్ళు చేస్తేగాని భోజనం కాని, కాఫీ, ఫలహారాలు కానీ లేవు.

శ్రీధర్‌రరావు గారు పెరటి తోట పని చూడాలి. పాదులకు కావల్సిన నీళ్ళు తోడి పోయాలి. యశోద, శాంతకు వంటపనిలో సహాయపడాలి. అంట్లు గిన్నెలు తోమాలి. మంజుల కుట్టు మిషన్ కుట్టాలి, పిల్లలకు ట్యూషన్ చెప్పాలి. రాణి ఇల్లు చిమ్మాలి. బట్టలు ఇస్త్రీ చేయాలి. తర్వాత శ్రద్ధగా చదువుకోవాలి.

వీళ్ళమీద అరుణ (పాలపిల్లగానే) కాంతమ్మ నిఘా. ఎవరైన తనకప్పగించిన పని చెయ్యకుండా ఏమారివున్నా వేణుబాబూ అని పిలిచి కేకేస్తారు. వేణు పేరు వినగానే చచ్చినట్లు చేస్తారు. ఆడవాళ్ళు తిట్టుకుంటూ తుమ్ముకుంటూ చేస్తారు.

అందరికంటె ముందుగా కష్టపడటానికి అలవాటుపడింది శ్రీధరరావుగారే!

"నీళ్ళు తోడిపోస్తుంటే, కరకరా ఆకలి వేస్తుంటే! ఏనింత ఆకలి పుట్టిన తర్వాత ఎరుగనే!" అంటారు.

"కష్టపడి పనిచెయ్యటంలో ఇంత తృప్తి, హాయి, ఆనందం వుందనే విషయం నా కింతవరకు తెలియదే!" అంటారు.

ఆయనకువున్న బ్లడ్ ప్రెషర్ లాటి రుగ్మతలు పోయాయి అంటారు. ఆయన భార్యను కూడా పనిచెయ్యమని హుషారుగా చేస్తారు. ఆమె పనిచెయ్యకపోతే, పనిలో ఏమారుతే "అరేయ్, వేణు!" అని కేకేస్తారు. ఆమెను ఆటలు పట్టిస్తారు.

"మీకు దణ్ణం పెడతాను వాడ్ని పిలవకండి. వాణ్ణి చూస్తేనే నాకు గుండెలదురుతాయి!" అని అంటుంది.

ఆయన పకపక నవ్వుతారు.

ఆయన్ని ఏమార్చాలని, "అబ్బ! అలా కూర్చోండి. మనం ముచ్చటగా మాట్లాడుకుని ఎన్నాళ్ళయింది? అబ్బ మీరు బలేగున్నారండి. పెళ్ళి కొడుకులాగా వున్నారు. పెళ్ళిలో మీరేం చేశారో గుర్తుందా?" అని కబుర్లో పెడుతుంది.

ఆయన నిజమేననుకుని మురిసిపోతాడు. మళ్ళీ వెంటనే, "ఆహా. ఈ సంగతి నాకు తెలియదనుకున్నావా? యూ కానీయ్" అంటాడు సీరియస్‌గా.

గబగబా పిండి రుబ్బుతూ, "పాపం, నిజంగానే పెళ్ళికొడుకనుకున్నాడు. "ఆ మొగం చూడు" అని గొణుక్కుంటూ, రుసరుస లాడుతుంది.

## 30

వేణు గదిలో అరుణ (పాలపిల్లగా) వస్తువులు సర్దుతుండగా మళ్ళీ ఆమె "స్కార్ఫ్" కనిపిస్తుంది.

వేణు దాన్నిచూసి వుదాసీనంగా, "అవతల పారేయ్ దాన్ని!" అంటాడు.

అరుణ ఆశ్చర్యపోతుంది. అంతకు


### మూడు వందలు లేక నాలుగు వందలతో కుటీర పరిశ్రమ

జీవితానికి కావలసిన అత్యవసరమైన వస్తువుల ధరల పెరుగుదల మూలంగా విద. మధ్యతరగతి ప్రజలు ఇబ్బందిపడుతున్నారు. ప్రస్తుతవృత్తితోపాటు సహాయకారిగామరో పని ప్రారంభం చేయనిదే జీవితాన్ని నెట్టుకురావడం కష్టం. తెలుగుభాషలో రెండు పుస్తకాలు పబ్లిషర్ ప్రచురణచేసి మార్గం చూపారు. కుటీర పరిశ్రమల ద్వారా ఏవిధంగా లాభాలు పొందునదీ వివరంగా ఇవ్వబడినది. స్త్రీలు, పిల్లలు ఈ పరిశ్రమలను తేలికగా నడపగలరు. ముడిసరుకు, మెషినరీల వివరములున్నవి. పుస్తకంపేరు "ఆధునాతన కుటీర పరిశ్రమలు" పేజీలు 640. వెల : రు. 23/- "అన్ని చేతిపనులు" పేజీలు 464. వెల : రు. 20/- సరిక్రొత్త కుటీర పరిశ్రమ ఇంగ్లీషు 20/-. డిటర్జెంట్ పౌడర్‌తో కలిపిన సోప్ హిందీ (Hindi) 20/- Laghu udhyog Hindi Price Rs. 35. పోస్టేజీ రు. 4-00.

**Cottage Industry (AJR-50) P,B. 1262, Near Red Fort and Subash Marg. Behind Recruiting Office, Delhi-6, Phone : 262835.**

29-8-75 సంచిక నుంచి
సినిమా కథల పోటీలో
ఎన్నికైన కథ

# 'జగన్నాటకం'

రచన
శ్రీ కె. యస్. రావు

ప్రారంభం!

ముందు అది నా ప్రాణంతో సమానమన్నాడు, ఇప్పుడేమిటి ఇలా అంటున్నాడను కుంటుంది. ఆ మాటే అడుగుతుంది.

వేణు అరుణ గురించి క్రోధంగా మాట్లాడతాడు; ఆమెను తూలనాడతాడు.

నయవంచకి. ప్రేమించాను అన్నది. ఎన్నో అన్నది. ఆ పూళ్ళో ఎవరో ధనవంతుడ్ని పెళ్ళాడి వుంటుంది. నేను దేవతగా ఆరాధించాను. కాని, ఇలాంటి 'గాలి కోడి' అనుకోలేదు; ఇలా మోసం చేస్తుందనుకోలేదు." — ఇలా ఎన్నో మాటలు అంటాడు.

(పాల పిల్లగా వున్న) అరుణ వెక్కి వెక్కి ఏడుస్తుంది. రోషంగా, "నా గురించి నీవు ఇంతేఅంచనా వేశావన్నమాట! అప్పుడే నీకేం తెల్సు. నేను ఎంత త్యాగం చేశానో...' అరుణను తానే అన్న విషయం తానుగా చెప్పుకుంటుంది.

వేణు పకపక నవ్వి, నా కిదీన్ని చెప్పలేదే అంటాడు. అతడ్ని కౌగిలించుకొని ఏడుస్తుంది. అతడు లాలిస్తాడు.

## 31

పై దృశ్యాన్ని మంజుల కిటికీలోంచి చూస్తుంది.

అరుణ మేడ దిగి రాగానే ఆమెను ఎత్తిపొడుపుగా మాట్లాడుతుంది.

"ఎన్నాళ్ళ నుంచి సాగుతోంది ఈరంకు. ఛీ! ఇది సానికొంపకంటె హీనం—"

ఇలా-నానా మాటలు అని రాద్ధాంతం చేస్తుంది. ఇంట్లోవాళ్ళు అందరూ చేరతారు.

వేణు కల్పించుకుని అరుణ ఎవరో చెబుతాడు

అరుణ వేణుకు తెలియని ఇంకో విషయం చెబుతుంది.

ఆమె తండ్రి పురుషోత్తంగారు తన స్నేహితుడయిన బ్యాంకు ఏజెంట్ ద్వారా, వేణు గాజు పరిశ్రమ పెట్టటానికి సహాయం చేశారన్న విషయం అరుణ చెప్పేవరకు ఎవరికీ తెలియదు.

## 32

అరుణ గుమ్మంలో నిలబడి బాబీకి బెలూన్స్ కొనిపెడుతూ వుంటుంది. ఆ సమయంలో ఇంటిముందునుంచి ఒక కారు వెళుతుంది. అందులో రాజు (అరుణకు, వేణుకు క్లాస్‌మేట్) వుంటాడు. రాజు అరుణను చూస్తాడు. ఆశ్చర్యపోతాడు.

"మన మధు తమ్ముడు ఇలు బాస్!" అని చెబుతాడు అతని అసిస్టెంట్.

రాజు ఎవరో కాదు, మధు చేత క్లబ్‌లో పేకాడిస్తూ అతనికి ఫైనాన్స్ చేస్తున్న "బాస్."

రాజుకు అరుణమీద మోజు లోగడ వేణు కాలేజీ మానేసి ఆ వూర్నుంచి వచ్చేసిన తర్వాత అరుణ వెంటపడతాడు. ఆమె దగ్గర తన కోర్కె బయట పెడతాడు. అందుకు అరుణ చెంపకాయ కొడుతుంది.

ఇప్పుడు అరుణను ఈ వూళ్ళో చూడగానే అతన్లో ప్రతీకార వాంఛ తలఎత్తుతుంది. ఆమెను ఏదో విధంగా అనుభవించాలని కుట్ర పన్నుతాడు.

మధుని పిల్చి అరుణ సంగతి చెపుతాడు. ఎలాగైనాసరే ఈ రాత్రికి ఆమెను తన నివాసానికి తీసుకురమ్మని ఆజ్ఞాపిస్తాడు. రాజు తనకు బాస్ కావటంవల్ల కాదనలేక పోతాడు, సరేనంటాడు.

ఆ రాత్రికి మధు దొంగతనంగా వేణు ఇంటికి వస్తాడు.

చీకట్లో అరుణ అనుకుని నిద్రపోతున్న రాణి మొగంమీద మత్తు మందు జల్లిన గుడ్డను కప్పుతాడు. ఆమెను భుజంమీద వేసుకుని బయట ఆగి వున్న కార్లో రాజు దగ్గరకు తీసికెడతాడు.

కాంతమ్మ పెట్టిన కేకలకు వేణు మేల్కొని ఆ కారును వెంటాడతాడు.

రాజు గదిలోకొని ఆమె తన చెల్లెలు రాణి అని తెల్సుకోలేడు. షాక్ తింటాడు. పొరపాటు జరిగిందని రాజుతో చెబుతాడు.

"ఫర్వాలేదులే, ఈ పిట్టకూడా బాగానే వుంది వుంచు" అంటాడు రాజు.

"ఆమె నా చెల్లెలు!" కోపంగా అంటాడు మధు.

"మరీ, మంచిది" అంటాడు రాజు పకపక నవ్వుతూ.

మధు ఆవేశపడి రాజు మీదకు దూకుతాడు. రాజు అనుచరులు మధుమీద కలియబడతారు.

ఈ లోపల రాణికి స్పృహ వస్తుంది.

మధు రాజుతోనూ అతని అనుచరులతోనూ పోట్లాడుతున్న సమయంలో వేణు అక్కడికి వస్తాడు.

అన్నదమ్ములిద్దరూ, రాజునూ, అతని అనుచరులనూ చావ చితక తంతారు.

రాణిని తీసుకుని యింటికి వస్తారు.

## 33

మధులో పశ్చాత్తాపం కలుగుతుంది. పాత అలవాట్లు మార్చుకుని బుద్ధిగా ఫ్యాక్టరీ పనులు చూస్తూ వుంటాడు.

త్వరలోనే ఆ యింటి వారి మనస్తత్వం మారిపోతుంది. శ్రమపడటంలో వున్న హాయి, తృప్తిని గ్రహిస్తారు. కష్టపడి పని చేయటంలో తప్పు ఏమీ లేదని ఒప్పుకుంటారు. వేణుని అభినందిస్తారు.

పురుషోత్తం గారు వస్తారు. అరుణను వేణు కిచ్చి పెళ్ళి చేస్తారు. వేణు పెళ్ళికి ఖర్చులు ఎక్కువ పెట్టకూడదు, పెళ్ళిళ్ళు ఆడంబరంగా వుండకూడదు. బాద్యతంగా వుండకూడదు. సింపుల్‌గా వుండాలంటాడు. మామూలుగా జరుగుతున్న పెళ్ళిళ్ళ గురించిన విమర్శలు వస్తాయి.

మొత్తానికి వేణు, అరుణల పెళ్ళి సింపుల్‌గా, ఆదర్శప్రాయంగా జరుగుతుంది.

ఆ సందర్భంలోనే వాళ్ళ పాత బిల్డింగ్‌ను మళ్ళీ కొనుక్కుంటారు.

అందరూ తమ స్వంత యింటికి వెడతారు.

వచ్చినవాళ్ళు ఈ కుటుంబగాథ, నేడు త్రిశంకు స్వర్గంలోపడి, అనేక బాధలు పడుతూ, పతనమయిపోతున్న, వేలాది మధ్యతరగతి కుటుంబాలకు ఆదర్శప్రాయంగా వుందని అభినందిస్తారు.

'శ్రమ జీవన' సూత్రం నేడు ప్రతి వ్యక్తికి, ప్రతి కుటుంబానికి, దేశానికి అవసరం. జీయమని, దేశసంపద పెరగాలంటే, ప్రజలు సుఖజీవనం చెయ్యాలంటే, అందరూ ఒళ్ళువంచి కష్టపడి పనిచెయ్యాలి. 'శ్రమజీవనం' ఒక్కటే సరైన మార్గం అన్నది ఈ కథకు నీతి. 'ఫాల్స్ ప్రెస్టేజి'తో మధ్యతరగతి కుటుంబాలు ఆర్థికంగా నైతికంగా పతనం చెందకూడదనే ఈ కథ వుద్బోధిస్తుంది.

(సమాప్తం)

